Regd No. H. 48 / M. 3813

ప్రతి సోమ, గురువారము వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౬ సంచిక ౬౬

గోలకొండపత్రిక

పిడిపత్రిక — హైదరాబాదు దక్కన్ — చిత్రభాను సం॥ర వైశాఖ ... గురువారము

జపానుపై అమెరికా విమానాల దాడులు

అనేకములైన యిండ్లు మున్నుగువాటికి భీకరనష్టములు

ఫ్రెంచివారియుద్ధనౌకలు జర్మనులకొసగ బడినవి

ఏప్రిలు ౧౬,౧౭,౧౮వ తేదీలలో వివిధయుద్ధరంగములనుగురించి ప్రకటితములైన వార్తలు క్రిందవిమర్శించబడుచున్నవి.

జపానుతో యుద్ధము

జపానుతో బ్రిటిషుమంత్రిమండలివారలు చేయుచున్న యుద్ధములో ...

బర్మాలో పోరాటము

బర్మాలో బ్రిటిషువారిసైనికదళ మొకటి ...

భారతదేశములో ఆందోళన

...

ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియావారిపోర్టుమోర్స్బీపై జపానీయుద విమానాలు బాంబులను ఏప్రిలు ౧౭వ తేదివరకేసిన నష్టము ...

ఫిలిప్పైనుదీవులు

...

రష్యా

...

లిబియా

...

కౌలుదారుల శాసనము

...

విమానాలదాడులు

...

ముందువేతులు

...

గోలకొండ పత్రిక

చిత్రభాను సం॥ర వైశాఖ శు॥ ౭ గురువారము

సొంతబళ్లు

ప్రపంచమంతటను జనులువిద్యకుఎంత ప్రాముఖ్యత యిచ్చుచున్నారో మరేవిష యానికిని ఇచ్చుటలేదు. యూరోపుఖండ ములోని దేశాలన్నియును, అమెరికాలో ని ఇంచుమించు అన్నిదేశాలును, ఏష్యా ఖండములోని జపానువంటి ఒకటి రెండు దేశాలును విద్యకు మొట్టమొదటి స్థాన మిచ్చినారు. ౫౦ఏండ్లకుపైబడిన జనులలో పైవకనఖరచినదేశాలలో విద్యరాని వారు అరుదుగాఉన్నారు అందు నూటికి ౯౫, ౯౯వరకు చదువనేర్చినవారున్నా రు. రష్యాదేశము ౧౯౧౭వరకు నిరంకుశ చక్రవర్తుల పరిపాలనలో నుండెను. నిరం కుశులకు కొందరికి ప్రజలుచదువుకొనుట ఇష్టముండదు. అందుచేత రష్యాలో ౧౯౧౭ వరకు నూటికి ౧౩ మంది మా త్రమే విద్యనేర్చినవారుండిరి. తర్వాత రష్యాచక్రవర్తులను ప్రజలు కాల్చిచంపి వేసిరి. రాచపురుగులేకుండా వెదకివెదకి వారిని ఊరితీసిరి. అటుపై రష్యాకు లెనిన్ అనుమహాపురుషుడు ఏకైకనాయ కుడయ్యెను. అతడధికారము వహించిన వెంటనే ఒక ఫర్మానుజారీచేసెను. "నా దేశములో చదువురానివాడు ఉండ కూడదు." అని, ఇంకేమున్నది. నాయ కునిపూజ్య ఫర్మానును ఆచరణలో ఉం చిరి. అనేకశతాబ్దములనుండి కానిపని ౨౦ ఏండ్లలోనే నెరవేరెను. ౧౯౩౫ వరకు రష్యాలో చదువు వచ్చినవారు నూటికి ౯౦ మందిఅయిరి! అదేకథజపా నులో జరిగెను. ౫౦ ఏండ్లక్రిందట జపాను మనకన్న అథ్వాన్నముగా ఉండెను. జపాను చక్రవర్తి తనదేశమందు నిర్బం ధవిద్యాపద్ధతిని ప్రవేశపెట్టెను. ఇప్పు డచ్చట ఇంచుమించు అందరును విద్య వచ్చినవారే. అమెరికాలోను ఇంగ్లాండు లోను కోటీశ్వరులు తమ ద్రవ్యాన్ని కోట్లకొలదిగా విద్యకు ప్రత్యేకముగా ఇచ్చుచూవచ్చినారు. అచ్చట ఖాస్గీబళ్లకు న్న ప్రోత్సాహము మరిదేనికినిలేదు.

విషయమిట్లుండగా ౧౭ ఏండ్ల నాడు మనహైదరాబాదు రాష్ట్రములో విద్యాశాఖవారు ఒకఅపూర్వమగు ఆజ్ఞ నుప్రకటించిరి. హైదరాబాదు రాష్ట్ర ములో ఇకముందు ఖాస్గీబళ్లుఅనగాప్రై వేటులేక సొంతబళ్లు విద్యాశాఖవారి సెలవులేనిది స్థాపించుటకు వీలులేదు. అట్లుస్థాపించినచో నగరపోలీసుకొత్వాలు గాని జిల్లాతాలూక్దారుకాని దానిని మూసి వేయించగలడు. ఈవిధముగా ఇంకను చాలానియములను సిద్ధముచేసి ప్రకటించిరి. అది ౧౩౩౪ ఫసలీలోని మాట. ౧౭ ఏండ్లు గడిచిపోయెను. ఈ కాలములో పైఆజ్ఞపుట్టిన నాటినుండియు అవిచ్ఛిన్నముగా ప్రజలలో బహుళ సం ఖ్యాకులు (అనగా హిందువులే విశేష మనండి!) దీనిని ప్రతిఘటించుచు అన్ని సభలలోను అభిప్రాయనిర్ణయము (తీరు మానం) చేయుచూవచ్చిరి. ప్రజల నిర సనము ఎంతవిశేషముగా నుండుచూ వచ్చినదో వివరముతెలుపక ఇప్పుడు హైకోర్టుజడ్జీగా ఉన్నట్టి రామచంద్ర నాయకుగారు ఆకోలాలో ౧౯౩౧ లో (౧౧ ఏండ్లక్రిందట) తమ అధ్యక్ష ప్రసం గములో తెలిపిన వాక్యాలను కొన్నిం టిని ఉదహరించిన ప్రజలందరి అభిప్రా యమును తెలిపినట్లే అని తలచుచున్నా ము. వారిట్లుసెలవిచ్చిరి.

"ప్రజలు సొంతబళ్లను స్థాపిం చు విషయములో పెట్టిన ఆంక్ష విద్యావ్యాపకమునకు అత్యధిక మగు ఆటంకము. దీనిమూలాన సొంతబళ్లు చాలా పడిపోయినవి. తమరాజభక్తిపై తమ తెలివి తేటలపై ఇదిగొప్పదెబ్బ అని ప్రజలు అనుకొనుట సహజమే. ఈఆజ్ఞయొక్క నిజమగు ఉద్దేశ ము ఉస్మానియా విద్యాపీఠపు బళ్ళలో విద్యార్థులనునింపి తాము చేసిన కొత్తవిద్యా విధాన పద్ధ తిని చూచితిరా ఇడెంత విజయ వంతముగా సాగుచున్నదో అని ప్రపంచానికిచూపించుటకే యీ యీ యెత్తువేసినట్లు కనబడు చున్నది. ప్రపంచములో ప్రతి దేశమందును ప్రభుత్వాలు ప్రజ లనువిద్యావిషయములోపాల్గొను మని ఆహ్వానించు చున్నవి. కాని మన యీ అగ్రదేశసంస్థా నము ప్రజలను పాల్గొనకుండా ఆజ్ఞాపించు చున్నది.

ప్రథాపనగరములో 3 కాలేజీల ఉన్నత పాఠశాలలున్నవి. కాని ఒక్కదానిలోనూముల్కీ భావల చెప్పించరు. ఈ కారణముచేత విద్యపై ద్రవ్యముబాగావ్యయము చేసినను విద్యావ్యాపకము ఎక్కు వకాలేదు"

ఈవిధముగా ప్రజలు తమ అభిప్రాయ ములను ప్రకటించుచూవచ్చిరి. తుదకు గతవారము ౮ ఖుర్దాదునాడు ఖాస్గీ బళ్ల అంశులో ఒకమార్పును చేసిరి.

"ఇకముందు సొంతబళ్ళను స్థాపిం చుటకు విద్యాశాఖవారిసెలవు అవసరములేదు"

ఇంతవరకు బాగున్నది. కాని తక్కిన షరతులు ఇంచుమించు అట్లేయున్నవి. అవేవనగా:

౧ సొంతబడిని స్థాపించినవారు స్థాపించిన ౧౫ దినాలలోగా విద్యాశాఖవారి కాసంగతి తెలుపవలెను

౨ ఏటేట బడిలోని విద్యార్థులసంఖ్య తదితరవిషయాలు జిల్లా విద్యాధికా రికి తెలుపవలెను

3 హైస్కూళ్ళు స్థాపించువారు ప్రభుత్వ మువారి అనుమతి పొందవలెను.

౪ పాఠప్రణాళికలో రాజభక్తికి భంగ కరమును వివిధమతములకు ఆయావ కరములగు విషయాలుఉండగూడదు

౫ సొంతబళ్ళనువిద్యాశాఖాధికారులకు పరిశీలించు అధికారముగలదు.

విద్యార్థులసంఖ్య "మున్నగు విషయాలు" తెలుపుట, సర్కారీ విద్యాధికారులు సొంతబళ్ళను పరీక్షించుట అనునది ఎప్పు డునిర్ణయించినారో అప్పుడు ప్రభుత్వము వారు సొంతబళ్ళకు ద్రవ్యసహాయము చేయవలసియుండును. అధికారాలతో బాధ్యతలుండితీరును. అధికారము మా త్రము చెలాయింతుము బాధ్యతయాత్రి ముమాదికాదు అనుటకు వీలుండదు. ప్రజలప్రభుభక్తిని సంశయించుట తగిన పనికాదు అని ఆనాడే రామచంద్రనా యకుగారు తెలిపియుండిరి. ఇదివరలో హై స్కూళ్ళనుస్థాపించువారు విద్యాశాఖాధి కారి సెలవుపొందవలసినట్లు ఖాస్గీబళ్ళ గస్తీలో శాసించియుండిరి. ఇప్పుడుదర్జా ఎక్కువయినది. ప్రభుత్వమువారి సెలవు కావలెనని శాసించినారు. అంటే సెలవు దొరకుటలో ఇంకాఎక్కువగా యిబ్బం దియుండవచ్చును.

ఇటీవల మరొకగస్తీ వచ్చినది. దానిప్రకారము ఇకముందు అన్నిబళ్ల లోను తప్పకుండా ఉర్దూలోనే ఇంచు మించు సంపూర్ణముగా విద్యచెప్పింతురు. ఈకొత్తగస్తీ ఒకదిక్కు ప్రకాశమాన మైన తర్వాత పాతఖాస్గీబళ్ళ గస్తీని వికించిత్తో మార్పుచేసినను పర్యవసాన మొకటే. ౧౯౩౧లో రామచంద్రనా యకుగారుఉస్మానియా విద్యాపీఠ.బళ్లను భర్తీచేయు నుద్దేశముతో ఖాస్గీబళ్ళగస్తీ స్వరూపముదాల్చెనని సెలవిచ్చిరి. ఇప్ప టికి ఉస్మానియాబళ్లు బాగాభర్తీఅయి యుండును. పైగా అంతాఉర్దూమయము ఈరాష్ట్రమంతా ఉర్దూమయము అను సూత్రప్రకారము కొత్తగస్తీ వచ్చెను. పాతగస్తీలోని ఆకొద్దిమార్పును ఈ కొత్తగస్తీ అపహరించివేసినది. "నీ రుమాలను బ్రతికినిపోయెను" అన్న మొగలాయికథగా పరిణమించింది.

భారతీయుల కర్తవ్యము

జవాహర్లాలుగారిప్రబోధము

అలహాబాదులో ఏప్రిలు ౧౭వ తేదినపండిత జవ హర్లాలుగారు పత్రికలక్రింది ప్రకటనచేసినారు:-

దేశమాత ప్రాచీనగౌరవము నవిలుప్తగౌరవల క్షితభారము మనఅందరిమీదనున్నది- దేశమాత కొఱకై మనమెంతగొప్పత్యాగముచేసినను మన ఋణముతీరదు-మనము మనరక్తధారలను అశ్రు ధారలనుప్రవహింపజేసి ఎండిపోయినభారతవనము ను తిరిగిచిగురింపవలెను- అప్పుడు భారతభూమి లోనుండి సంపూర్ణస్వరాజ్యమను దివ్యకుసుమము మరలవికసింపగలుగును. [illegible] మన దేశమందంతటను అప్పుడు వ్యాపింపగలదు-దీనికి ఆత్మార్పణరూపమైన తప స్సే ప్రధానసాధనము.

"క్రిప్సుగారు ఇండియానుండి పోవునప్పుడు కరాచీలో విలేఖరులతో "ఇక్కపూర్తిగాయిచ్చ్యం ది-మేముఅంగీకరిస్తాము-పూర్తిగా యివ్వకపోతే మాకవసరముల్యేదండి- మేము అంగీకరించము" అని కాంగ్రెసుకార్యసంఘమువారు దనతోచెప్పి నట్లును. అందువల్లవారికేమీ లేదు ఇవ్వలేదు- అనిక్రిప్సుగారన్నట్లు నేను పత్రికలలో చదివితిని.

అందువల్లవారికేమీ యివ్వలేదు-అని క్రిప్సు గారన్నమాట ఒక్కటిమాత్రమే నిజము. సరే గా ని-యిదివరకెన్నడూకూడా బ్రిటిషు ప్రభుత్వము వారుభారతీయులకు స్వపరిపాలనము నిచ్చియుం డలేదు- "ఇక్కమేరకంతా పూర్తిగాయియ్యండి" అనిమేమిప్పుడెంతమాత్రముకోరలేదు- ఇండియా కిప్పుడు ముఖ్యంగాలభించవలసిన ప్రభుత్వాధికా రమునమాత్రమే మేమిప్పుడుకోంటిమి-మేముకో రేదంతాయింతేనని క్రిప్సుగారనుకొన్నయెడల అదిగొప్పపొరపాటే"

"ఇండియారాజకీయములు అగ్రముపొందకై నవాటిలో శాశ్వతీకరించదగినవి [illegible] అధికారము ఉండకూడదనియు ఆమూలాగ్రము [illegible] సంపూర్ణస్వాతంత్ర్యము ఉండవలెననియు కాంగ్రెసువారు మొదటినుంచి కోరుచున్నారు-దీనికొరకై వారు చాలాకాలంనుం చి చాలాకష్టాలను గురియగుచున్నారు-

౧౫౦సంవత్సరములనుంచి ఇండియాలో ప్రజలందరు బ్రిటిషువారి పరిపాలనకు లోబడియుంటున్నారు- ఈ ౧౫౦ సం॥ల రాజ్యాధికారమునకు సంబంధించినచరిత్రను భారతీయు లు మరచిపోలేరు- కాని దీనినంతయు ప్రజలు మరచిపోవునట్లు చేయుటకు నేనిప్పుడు [illegible] రించాము,

దేశంలో యిప్పుడు ప్రభుత్వవ్యయములు మిక్కిలి హెచ్చుగావున్నవి-ఇవన్నియు పూర్తిగా తగ్గిపోవలెను-ఉపయోగపడని దర్బారులవైభవ ములుండకూడదు- హోదాలు, ఎక్కువజీతములు కూడా పోవలెను. ప్రభుత్వకార్యాలను యిప్పుడు చేస్తున్న వారిలో అసమర్థత చాలాఅధికముగా వుండును. ఈకార్యాలను జరుపుటకు సమర్థులైన వారినినియమించవలెను. "మీరు రెండుగుండల సంవత్సరాలనుండి మాదేశంలోఉన్నవారుకోవచ్చా [illegible]-మీరుమాకేమైన లాభమును కలిగిం చియుండలేదు-[illegible] మీకేలాటి ద యచేయవలసినదే-[illegible] యింతటితో మీకుమాకు సంబంధం తెగిపోయిందిగా" అనిజెప్ప [illegible] ప్రముఖుడు చెప్పినాడు. అట్లే నేనుకూడా బ్రిటిషువారికి తెలుపగోరు చున్నాను.

స్వరాజ్యమువచ్చేవరకు మాకిప్పుడు మిక్కిలి క్రమబద్ధ ముగాపున్నది-ఈపరిస్థితిలో మావాదనలు [illegible] పెట్టుకొనిపోయినవి-మాగొంతులు ఎండిపోయినవి-మాకున్నపాపములను మీరిప్పుడు పూర్తిగాతీర్చుకొ నవలెను-మీరిప్పుడు క్రిప్సుగారిని కోరియుండలేదు-

ఇప్పుడుదేశరక్షణ బాధ్యతను భారతీయులే వహించుటకు ముఖ్యంగాకోరవలసిన అధికారము నుమాత్రమేమాకియ్యవలెనని మేముక్రిప్సుగారితో చెప్పితిమి-ఈఅధికారముఅనుకూడా మాకియ్యక పోతే మాకుప్రాణతుల్యమైన మాదేశమునుమేము రక్షించుకోలేము. మాకుస్వాతంత్ర్యంవుండదు. ఇటువైపుకూడా మేమునీఅభిలాషను నెరవేర్చవలసి వుంటుంది-దేశరక్షణకార్యములను పరిగణించవలసి నప్పుడు యిప్పుడున్నప్రభుత్వంవారు తగుమాత్రం అధికమైన అసమర్థతకనబరుస్తున్నారు.

ఎట్లయినప్పటికి ప్రభుత్వమువారితో సమాధానపడ వలెనని మేముపూర్వకంగాకోరినాము- అం దునిమిత్తము మిక్కిలిగొప్పత్యాగమును చేయుట కే మేముఅంగీకరించము- మేముకలలుకొదలేచిన అమూల్యములైన హక్కులను గురించి నేనిప్పుడు చెల్లదించినటుల కాంగ్రెసువారికి మాత్రమే కా కుండా సామాన్యప్రజలకుకూడా అత్యధికమైన ఆశ్చర్యముకలుగక మానదు-మాకేంమరితేమా,యీ హక్కులన్నిటిని మీరునిజంగావదలుకొదలచా రా-అని వారుమమ్ము-మీద చేలువేసుకొని మమ్ము అను అడుగుదురు.

ఇండియాదేశము జపానువారివశం కాకుండా చేయుటచే భారతీయులకందరికీ ముఖ్యకర్తవ్య ము. దీనిశత్రువులుఒకటికొక్కపను చేయుటకై ను భారతీయులు వెనుదీయకూడదని గట్టినమ్మక ముతో అమూల్యమైనయీహక్కులన్నిటిని వద లుకొదలచుటకు మేము అద్వితీయముగానే అంగీకరించాము. ఇండియాదేశమును రక్షించుట కుతీవ్రమైనదేశీయులు కోట్లకొలదిగా సేనలోచేరవ లెను. కోట్లకొలదిప్రజలు దేశమాతస్వాతంత్ర్యా నికొరకు ఆత్మార్పణముకూడా చేయవలెను, సర్వతో పరిత్యాగములో ఢిల్లీభవనములో నివసిస్తూ రాజప్రతినిధియుప్పుడు అర్జినెన్సులను ప్రకటిస్తూవు న్నాడు ఈపద్ధతివల్ల దేశమునురక్షించుట అసం భవము.

ఇదివిలంగా అమెరికావారియుద్ధమే బ్రిటిషు మిత్రమండలిలోని అన్నిదేశాలవారికిన్నీ అమెరి కావారు కోట్లకొలది గాథలను, ఆయుధసామ గ్రులనుపంపించి అత్యధికమైన సహాయమును చేస్తున్నా రు-ఈయుద్ధంలో బ్రిటను దేశంవారు అమెరికా వారినిమించగలిగియుండలేదు

మనమురక్తధారలను అశ్రుధారలనుకూడా వద లవలసివుండునేమో-మనయా బర్మా దేశములో ప్రజలకు పట్టిన యిడుములే-[illegible] దుర్గతి [illegible] మేము ప్రభు త్వమువారితో సమాధానపడుటకు పూనుకొని అమూల్యమైన హక్కులనుకూడా వదులుకొను టకు అంగీకరించినాము-ప్రభుత్వాధికారమునొం [illegible] మిక్కిలిశ్రేష్ఠంగా జరగవలసిన సమ్మతముతో [illegible] మేముఅంగీకరించినా ము గాని చివరకు జరిగిందికాదు-ఇటువైపు దేశము లక్ష్యంగా దేశరక్షణ యేర్పాటులను చేయ వలెను.

"బ్రిటిషుప్రభుత్వమువారిప్రతినిధులుగా ఇండి యాకువచ్చేవారందరును [illegible] మాకప్పుడప్పుడుకేక మాట్లాడుచున్నారు-కనుక భారతస్వపరిపాలనమునుగురించి యిటుపైనికాం గ్రెసువారు ప్రభుత్వమువారిచే నేమీకోరదలచు కోలేదు-యిటువంటివాదనలను చేయము.

"ఇటువైపు మనకుచాలాకష్టాలు కలుగవచ్చు ను-మనమూకోరకపోయినమనకేమియునుంపు-కాని భారతీయులు ధైర్యమునువదలరాదు- భారతదే శమునకుకలుగు భారతీయులందరును గట్టి గావట్టుకొనివుండవలెను-ప్రజలందరును తమతమ విధులను మనఃపూర్వకంగా నెరవేరుస్తూవుండవలె ను గాని తమస్థానములనువదలిపారిపోగూడదు. స్త్రీ లుపురుషులుకూడా తమకర్తవ్యమును సరిగా నెరవేర్చుచుండవలెను-అన్ని పనులలో ధనికులం దరూ [illegible] జరుగుచుండును- ఇదిమనకు కష్ట కాలమునుభరించవలసిన కష్టదశ-దీనిలో మనము [illegible] మనమ్ము బతికిపున్నంతకాలము స మర్థనీయమును సరిగా నెరవేర్చుచుండవలెను- అధికారమున్నా, లేకపోయినా భంగము కలిగేలాగు యెవరుకూడా ప్రవర్తించకూడదు"

విమానాలన్ని నష్టమైనవి

బ్రిటిషుప్రభానిరర్సిల్ గారు బ్రిటిషుపార్ల మెంటుకామన్సుసభలో ఏప్రిలు ౧౬వ తేదిన ఉపన్యసించినప్పుడు మిత్రమండలివారిదేశములలో(బెన్ గాలీ [illegible]) విమానాలుభారీగాలను దెబ్బతీసిన పుడు అవిమానాలను ఎదుర్కొనుటకు పోయిన బ్రిటిషువిమానాలన్నియు-కొన్నిక్రిందపడిపోయి యునవుటవల్లను,మరికొన్నిపెద్దదెబ్బలనుతినుటవల్ల ను,మరికొన్నివిరుపయుక్తములుగ చేయబడుటవల్ల నునష్టమైనవని తెలిపిరి.

క్రిప్సుసూచనలపై బాలభాయిగారి విమర్శ

"సంపూర్ణబాధ్యతనియ్యకున్నను, న్యాయమైన [illegible] బాధ్యతతో కొన్ని జాతీయమంత్రివర్గము నే ర్పాటుచేసినచో, తక్కిన అన్ని విషయములం దును కొంచెసట్టువిడుపులుండుటకు మేముసిద్ధపడి యుంటిమి- కాని బ్రిటనుఅధికారముపదలుకొన ఇష్టపడలేదు-[illegible] మెులుదవని-"అనిబాలభాయిదేశాయిగారు ఏప్రి లు౧౭వతేది బొంబాయిలో కాంగ్రెసుభవనం దు జాతీయవాదప్రతినిధివర్గము జరిగినసభకు అధ్యక్షతవహించి ఉపన్యసించిరి.

కలరాకు అనుభవయోగము

నేను దాదాపు ౨౫ సంవత్సరములుగా హౌ మియోపతి-ఆయుర్వేద నిజామాబాద మొదలగుపట్ట ణములలో విసూచికావ్యాధిమునుతగిలిన (౨౫౦౦)మం దికి ఈఔషధమునువాడితిని-అందుపైకి (౨౫)గు రికంటెఎక్కువచావలేదు. నాకున్నస్వానుభవతగల్చు వందున ఇట్టిఅమూల్యమగు ఔషధయోగమును సర్వజనోపయోగార్థమై ప్రకటింపవలెనని మిమ్ము అనుసరించితిని-దయచేసి ప్రకటించి నన్నుకృతా ర్థునిచేయకోరెద.

యోగము:- (౧)తులంమిరియాలు (౧)తులం ఇంగువ-(౧)తులంపచ్చకర్పూరము- (౧/౪) తులంనల్లమందుసమభాగాలు మొదటిమూడువస్తువుల ను బాగుగానూరి వస్త్రకాలితముపట్టవలెను-మిగిలి నమూడింటిని బాగుగాకలియనూరి ఈరెండుమూర్ణ ములనుకలిపి ఈపొడిలోను మూడు (౧/౪) తులం పెండాల్ స్పిరిటును కలిపి సీసాలో దిట్టపరిచేది.

వాడుకొనువిధానము:- కలరా తగిలినవారికి వాంతులుభేదులు అగుచు ఉండెడియెడల ఒకచిటికెడు పొడిని ఒకతులంచల్లనీళ్ళలోకాని ఒకతులంసా రాయములోకాని కలిపిత్రాగించేది-వాంతులు మొదట తగ్గును-భేదులుకూడచాలమట్టుపడగును. గంట కుమూడునాల్గుభేదులు అగుచుండినయెడల,పైమో తాదులోసగముమాత్రమును ఒకతులంనీళ్ళలోకా ని సారాయిలోనికలిపిత్రాగించేది-ఒకటి- రెండు మూడుగంటలకు భేదివచ్చుచుండిన మందునివ్వగా దు-భేదితోత్తిగానిలువరాదు- ఒకవేళ వాంతిభేది మాత్రముఆగిపోయినయెడల ఊదినగ చెప్పబడిన రెండు కపాయములను కాచుమండవలయును.

౧-దాహానికు:- (౫౦)తులముల నీళ్ళలో రెండువేడుమిరపకాయలనువేసి బాగాకాచి నడి యగట్టివల్లార్చి కొంచెము(కుపిళ్ళ?)దీనినప్పుడెల్ల రెండుమూ డుచుక్కలు లేదా నువ్వుల పొంగలు

౨-మూత్రమువచ్చుటకు:-కొంకాయ పీచుకు కాల్చియూడిచ చేసి (౫౦)తులముల నీళ్ళలో పిడికె డుయాతిదమునిచి బాగాకాచినడియగట్టిచల్లార్చి కొంకిల్లడినను అది గకపోయిన రెండుమూడు నిమిషములకుకూడ రెండుమూడుతులములకు యామునివ్వవలెను-ఇదిగాక ఎరుకగల తులమునీళ్ళ తోనూరి నాభిచుట్టుపట్టు వేయవలయును. మూత్ర మువచ్చుచు-గమ్ముగాబొడ్డు కలిగినచో ఉదుటనీళ్ళ నుకిరాలోపోసి రెండుగంటలకు కాపవలెను- కొన్నిటికలుచల్లబడినయెడల గోధుమపొట్టుతోమ రునుపూపొడితోను మర్దించవలెను.

పథ్యము:-మూత్రమువచ్చువరకు యేలాటిఆహా రమునుఇవ్వరాదు-తిన్నపిన ప్రమాదము కలుగును. మూత్రమువచ్చిన [illegible] గంటలతర్వాత పిడికెడు పాతబియ్యమునురెండుమారులు [illegible] గంజి కాచి ఒకచిటికెడుఉప్పుమాత్రమువేసి [illegible] అయిన తర్వాత బాగుగాపిడికిలి [illegible] కి (౫)తులముల వుల్లిగడ్డరసమునకొరకు ఒక నిమ్మకాయరసమునుకలిపి తాపేది- ఇట్లురెండు మూడుదినములుచేసిన,కాల్లీతిన్న-కమలాఫలము లట్టాయి వారినిపరిపాలకుడు కాపవచ్చును-

కలరాకుమొదటిచిట్కా:- ౧వాంతి, ౧భేది అయినతోడనే ౩౦-౪౦తులముల నీళ్ళలో ౫-౬ తులములఉల్లిగడ్డరసమును దొరికినయెడలఒకనిమ్మ పండురసమునుకలిపి త్రాగించేది. వాంతి-భేది తగ్గును- ఇదినాస్వానుభవము.

టి. నారాయణాచారి

(పెన్షనుపొందిన విద్యాశాఖవారు)

వరంగల్ జిల్లా.

భారతీయులకు జపానురేడియోలలో బెదరింపులు

జపానుప్రథానసగరము టోకియోలోని రేడి యోలోచేసిప్రచారమందు భారతీయులు బెదరిం చబడుచున్నారు.కొలంబో,విశాఖపట్టణము,కాకి నాడలపైజపానువారలదాడులు అనేకరములను ధ్వంసముచేసినవని టోకియోలోచెప్పబడుచు న్నది. ఈదాడులముందురాబోవుఇంతకంటెభయం కరములైనదాడులకు నాందిఅని టోకియోరేడి యోలోచెప్పబడినది- ఈదాడులవల్ల కలిసిన నష్టములుచాలహెచ్చుగానుండవలెను- భారతీయు లు బ్రిటిషువారితోకలసి మోసపోయినచో భారతీ యులుఎట్టికష్టములపాలగుదురో ఈదాడులవలన మూలకంగా నిరూపింపబడినది-అనిటోకియోలో చెప్పబడినది-

పండిత నెహ్రూగారు

పండితజవహర్లాలునెహ్రూగారు అస్సాంలో నిరుత్సాహులవారిమార్గమునకు శ్రీ ఏప్రిలు ౧౭వతేదిఉదయము కలకత్తాకువచ్చిరి- అక్కడ వారిబర్మానుండివచ్చుచున్న జనులకుసౌకర్యములు కలిగించుచున్నసంఘలయొక్కయు కాంగ్రెసుసంఘముల యొక్కయు ప్రతినిధులు సహాయ ముచేసిరి-శ్రీమతి విజయలక్ష్మి నెహ్రూగారిసర్పుకార్యములు [illegible] నెహ్రూగారిని డాక్టర్ బి-సి-రాయ్ గారి ఇంటి కొద్దిగానిపో యిరి- వారు నేనుసామ్రాజ్యము పలికినారు-


పత్రికలవిలేఖకులతో నెహ్రూగారి సంభాషణ


"సుభాషచంద్రబోసుగారు జపానుతోకలసి ఇండియాలో ప్రవేశించి భారతీయులను విముక్తి చేయదలచితే మీరేమిచేస్తారు?" అని ఒకవిలేఖరి అడిగెను.


అందుకు నెహ్రూగారిట్లు చెప్పిరి:—

ఉద్దేశ్యమునుగూర్చి ఒక శంక

కరాచీలో పత్రికలవారలతో క్రిప్సుగారి భాషణము








టి. స్టేన్సు & కోలిమిటెడ్

వారి ఉత్పత్తి

కోయంబత్తూరు, దక్షిణ ఇండియా





భారతదేశ సమస్యలో రూజ్వెల్టు మధ్యవర్తిత్వము

బొంబాయినుండి సంతేచిపోవుట

శ్రీ బద్ధం ఎల్లారెడ్డిగారిపై అభియోగము

హైదరాబాదు ఖుర్దాదు ౧౭.

హైదరాబాదు కాశీరాము కస్టంరా ప్రకారము శ్రీబద్ధం ఎల్లారెడ్డిగారిపై తేబడిన అభియోగము లో నిలిచియున్న స్పెషల్ న్యాయస్థానమువారు తీరును నిర్ణయించుచు అభియోగమును హైకోర్టునకు పంపిరి. ఈ అభియోగము ఉరంగల్లు స్పెషల్ న్యాయస్థానములో ౨౬ తేదీయందు విచారణ జరుగును. రెడ్డిగారు తీర్పును పత్రమును ప్రాతిపదికగా చేసికొనబడినటుల తెలియుచున్నది.

కరీంనగరంజిల్లా ఆంధ్రమహాసభ

(స్వ-వి) కరీంనగరం ౧౩-౩-౫౧

క్రిందివారలు కరీంనగరం జిల్లాస్థాపనమంది ఆం-మ-స-స్థాయీసంఘసభ్యులుగా ఎన్నుకోబడినారు.

పోల్కంపల్లి వేంకటరామారావు, బోయినపల్లి వెంకటరామారావు, ఏ-ప్రభాకరరావు, ఎమ్-భూపతిరెడ్డి, జి-రామకృష్ణరెడ్డి, పి-వెంకటేశ్వరరావు, వి-శ్రీపతిరావు, బద్ధం ఎల్లారెడ్డి, బాపురెడ్డి గారలు.

విశ్వబ్రాహ్మణుల వింతచర్యలు

(స్వ-వి) మెదకునగర ౨-౫-౫౧

మా విశ్వబ్రాహ్మణ బంధువులు నిర్వహించిన సభలో ... దురాచారముల నిర్మూలనము చేయవలెనని తీర్మానించిరి. కల్లు, సారా, మాంసము మొదలగువాని నిషేధము ... విశ్వబ్రాహ్మణులు శ్రేష్ఠమైనవారని ... ఇంటియందు మాంసభక్షణము చేయరాదని ... [illegible]

అన్నివర్ణములలో సంస్కరణము జరుగుచుండగా మనవిశ్వబ్రాహ్మణులు కల్లు, సారా, మాంసము మొదలగువానిని విడువక ... [illegible]

విశ్వబ్రాహ్మణ సోదరులారా! ఇకనైన మేల్కొని ... ఆంధ్రమహాసభలో చేరి ... [illegible]

ఇట్లు
సాంబయ్యాచారి,
విశ్వబ్రాహ్మణ కార్యదర్శి

ఆర్యసమాజప్రచారము

(స్వ-వి) నల్గొండ ౧౧-౫-౫౧

... గ్రామమునకు ... ఆర్యసమాజప్రచారకులు శ్రీ ... గారు విచ్చేసి ... ఆర్యసమాజ సిద్ధాంతములను గురించి వ్యాఖ్యానము చేసిరి ... హరిజనులు ... [illegible]

కల్వాడుపల్లి

(స్వ వి.) ఖుర్దాదు ౧౫౫౧.

ఈగ్రామము ఆదిలాబాదుజిల్లాలో సర్కారు ... ఇచట అఖండవర్షము కురిసి చిన్న చిన్న కుంటలు తెగిపోయినవి. ఈగ్రామము సరిహద్దు అల్లంపురము గ్రామము సరిహద్దులో కుంటకలదు. అందులో యున్నదు హరిజనబాలికలు ... [illegible] పోయిరి.

ఒక బాలుని దుర్మరణము

(స్వ-వి) మహబూబునగరం ౩-౩-౫౧

... ఒక చిన్న ... బాలుడు ... ఆడుకొనుచుండగా బావిలో పడిపోయెను ... పోలీసువారు ... బాలుని శవమును బయటకు తీసిరి ... [illegible]

జాతీయవారము-ఖమ్మం

(స్వ-వి)

జాతీయవార సందర్భములో దేశీయభాషీయ స్త్రీలయందు ... ఆంధ్రజనసంఘ కార్యదర్శిగారగు శ్రీ ... నారాయణరావుగారు ... జాతీయవారము ... [illegible]

హరిజనసేవసంఘమువారి యాజమాన్యమున ... విద్యార్థులకు ... ప్రభాతభేరీలు జరుపబడెను ... ఆంధ్రజనసంఘ కార్యదర్శియగు శ్రీ ... గారి అధ్యక్షతను ... [illegible]

ఈసందర్భమున విద్యార్థులకు ... శ్రీ ... గారు బహుమానములు ... వినిబహూకరించిరి—

జయప్రదముగా జాతీయవారము ముగింపబడెను—

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1946 సంవత్సరపు 3 o/o డిబెన్చు బాండ్లు కొనువారికై
సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకస్కీము.

(1) సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1946 సంవత్సరపు 3o/o డిఫెన్సు బాండ్లు ప్రకటించబడిన రీతిప్రకారము యిత్తురు.

(2) బాండ్లకొరకు దరఖాస్తుచేయువారు తాము బాండ్లకొరకు మొత్తములో ప్రతినెల 5 రు లు మొదలుగా చెల్లింపవలయును, రు. 100 లకు తక్కువకాని దరఖాస్తులు తీసికొనబడును.

(3) తరువాత బాండ్ల మొత్తము యీక్రిందివిధముగా చెల్లింపవలయును. మొదటి మూడు నెలలవరకు ప్రతినెల 5 రూ కంటె తక్కువకాని చెల్లింపవలయును, మిగతమొత్తము దరఖాస్తుచేసిన తేదినుండి రెండుసంవత్సరములలోగా కొన్ని వాయిదాలుగా పూర్తిగా చెల్లింపవలయును.

(4) బాండు విలువపూర్తిచేయుటకై చెల్లింపబడిన కిస్తుమొత్తములపై బ్యాంకువారు నూటికి 2 1/2 వంతున వడ్డి యిచ్చెదరు.

(5) పూర్తిమొత్తము చెల్లించిన తరువాత బాండ్లు యివ్వబడును.

(6) బాండు మొత్తము పూర్తిగా చెల్లించినతరువాత ప్రతినెల 2 1/2 వడ్డి ... బాండు ... నుండి సరియైనవడ్డి చెల్లింపబడును.

(7) బాండుయొక్క పూర్తిమొత్తమును చెల్లించకముందే అవసరమైనచో బ్యాంకువారు దానిని నూర్పు—బట్టెట ప్రకారము ... చెల్లింపవలసిన మొత్తమును పట్టుకొని మిగత సొమ్మునిత్తురు.

హైదరాబాదు-దక్కను } మేనేజరు.
26—3—42 } కె. జె.. నిజాం

విరాయంటి రంగుపనులకు శ్రేష్ఠమైన
నూనె, రంగులు ఏమంటే
ది హైదరాబాద్ ఆయిల్ అండ్ పెయింటు
కంపెనీవారిచే తయారుచేయబడు
సింహంమార్కు
హ వు కో రం గు లే

1. స్వచ్ఛమైన డబుల్‌బాయిల్డు సింహంమార్కు ఆవిసెనూనె,
2. పసుపు పచ్చరంగులు (లేత, ముదురు) (పేవిడి)
3. వార్నిషులు
4. పెయింట్లు, అన్నివర్ణములు
5. డిస్టెంపర్లు
6. ధనాయిలు.

అన్ని పలుకుబడిగల దుకాణములలోను దొరకును.
వివరములకు
ది హైదరాబాదు
ఆయిల్ అండ్ పెయింటు కంపెనీ,
బి-83-3, బాగయామ్‌రోడు,
హైదరాబాద్-(దక్కను.)
Khanan Son]

అత్యద్భుతకుష్ఠురోగనివారిణి!!

కుష్ఠు, బొల్లి, వర్మమేహ, చర్మ, సుఖరోగ మున్నగువ్యాధులకు గ్యారంటీ చికిత్స. గుణములేదని రుజువుచేయువారికి రు 500 బహుమానము.

వివరములకు:- బ్రాంచి రెడ్డి అండుకో,
3560 కంగ్రుపే
సికింద్రాబాదు
(దక్కను)

హెడ్డాఫీసు
గోపాలపురం
వయా తణుకు తూ॥ గో॥ జిల్లా

దగ్గును పూర్తిగా నయముచేకొనుటకు

ట్రేడ్ మార్కు

జాండువారి
కాంఫో-కోడి-వానక

...
1. త్వరలో దగ్గును నివారించును.
2. అద్భుతమైన మరియు దీర్ఘకాలమునుండి ఉన్న రొమ్ము రోగము పూర్తిగా నయముకాగలదు.
3. మరియు ఇతర ... ఆరోగ్యముగా ... యును. శాకకోవలెను!

జాండుఫార్మావర్క్సు, లిమిటెడ్ బొంబాయి.
నైజాంరాష్ట్రపు ఏజంట్లు
డి. జె, పారిఖ్ అండుకో, సికింద్రాబాదు.

విజయలక్ష్మి

జనరల్ ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

ప్రధానకార్యాలయము-మదరాసు.

నిజాంరాష్ట్రము అన్నిప్రాంతములలో జిల్లా ఆర్గనైజర్లు, ఏజంట్లు కావలెను. వ్యాపారమును బట్టి పూర్తిమాత్రమే. లాభకరమైన ప్రతిఫలము. వివరములకు

కె. వెంకయ్యచౌదరి,

చీఫ్ ఆర్గనైజరు, ఖమ్మంమెట్టు (N. S. R.)

బలహీనమైన బిడ్డలకు

డాంతే

బాలామృతము

పుష్టియున్ను, బలమున్ను,

ఆరోగ్యము నిచ్చును

ది జనరల్ ఎష్యూరెన్సు సొసైటీ

స్థాపితము 1907 వర్తింపులో ముఖాభివృద్ధిగల సంవత్సరము 1940 అజ్మీర్
వ్యాపారము రు 68,53,800 మొత్తము రాబడి రు 34,51,654
ఆస్తి రు 1,04,57,714

సాధారణ ప్రజలకుకూడ తగినటువంటి పూర్తిస్వదేశీ లైఫ్ఆఫీసును వృద్ధిపొందించుచున్నది ... ఇన్సూరుచేయుటకు ఏజన్సీకొరకు క్రిందివారికి వ్రాయుడి.

ది ఆర్గనైజింగ్ సెక్రెటరీ

60 ... స్ట్రీటు సికింద్రాబాదు.

ప్రధానామాత్యుని ప్రసంగము

రహిఅలెదర్కు — ౯-౧౩ ఖుర్దాదునాటి సంపాదకీయములో ఇట్లు వ్రాసినారు:

"హైదరాబాదు మహామాత్యులు ఢిల్లీయందిచ్చిన ... ఉపన్యాసము ... మతసంస్థాపకస్థితినిగురించి ప్రసంగించినారు. "హైదరాబాదు ప్రజలకోరికలు తప్పకుండా నెరవేరును" అని తెలిపినారు. ... మన దేశసంస్థానముల ... [illegible] ... మన ప్రధానామాత్యుల ప్రయత్నాలు ... మన రాష్ట్రముయొక్క రాజకీయ ... విద్రోహులు ప్రయత్నములు చేయుచుండిరి.

మహామాత్యులవారు ... ముసల్మానుల ... [illegible] ... కృషి పద్ధతిని తెలిపినారు. దానిప్రకారము ముసల్మానులందరును ... అధికారులు ఆచరించుకొన్నట్లయిన ... సఫలతపొందము.

... ...

సికింద్రాబాదులో ప్రస్తుతపరిస్థితి ... [illegible] ... ఇద్దరు ... నలుగురు ... ఎక్కువైనారు.

... ...

౧౫ ఖుర్దాదునాడు ఉస్మానియా ట్రెయినింగు కాలేజియొక్క వార్షికోత్సవము హైదరాబాదు ప్రధానమాత్యుల అధ్యక్షతలో జరిగెను. ఆసందర్భములో వారిట్లు పలికిరి — "... [illegible] ... ఈరాష్ట్రములో ... చాలాయున్నవి — వాటినితగ్గించుటలో ... అవసరమైయున్నది. ... శ్రీ ... ఉపాధ్యాయులు ... సంతోషదాయకము."

... ...

గోలనుపాక శ్రీజైనమందిర కన్యాపాఠశాల నూతనభవనము ప్రారంభోత్సవము

౭-౯-౧౩౫౧ ఖుర్దాదు ౧౩౫౧ఫ. ఆదివారమునాడు ... శ్రీ రాజాబహద్దరు వెంకటరామారెడ్డి ఒ-బి-ఇ (పూర్వకొత్వాలు) గారిచే బాలికాపాఠశాలనూతనభవన ప్రారంభోత్సవము గావింపబడును.

ఆహ్వానసంఘాధ్యక్షులు

ఆంధ్రమహిళాసభాధ్యక్షురాలగు శ్రీమతి ... రెడ్డిగారు బాలికాపాఠశాల విద్యార్థినులకు బహుమానములొసగుదురు. శ్రీమతి ... శ్రీమతి ... గారు ... ఉపన్యసించుచున్నారు.

... ...

౭-౯ ఖుర్దాదు ౧౩౫౧ఫ ఆదివారమునాడు శ్రీ రాజాబహద్దరు వెంకటరామారెడ్డి ఒ-బి-ఇ గారు కొలనుపాకలోని బాలికాపాఠశాల ప్రారంభోత్సవము జరిపెదరు. కొలనుపాక చారిత్రకప్రసిద్ధిగల ... క్షేత్రము ... సందర్భమున శ్రీ ... ఉపన్యాసము ... కొలనుపాక ... [illegible] ... గోలకొండపత్రికా కార్యాలయములో శ్రీ ... గారితో ... తెలిసికొనదగును.

ఇట్లు,
మాడపాటి హనుమంతరావు

భువనగిరిమిత్రమండలి ప్రారంభోత్సవము

౭-౯ ఖుర్దాదు ౧౩౫౧ఫ ఆదివారము సాయంత్రము ౫ గంటలకు మ-రా-శ్రీ రాజాబహద్దరు వెంకటరామారెడ్డి ఒ-బి-ఇ (పూర్వకొత్వాలు) గారిచే భువనగిరిగంజియందుగల మిత్రమండలి ప్రారంభోత్సవము జరుపబడును.

కార్యక్రమము ... పర్యవేక్షించెదరు. ఉత్సవానంతరము శ్రీ రాజాబహద్దరుగారు భువనగిరిగ్రామమందు నడుపబడుచున్న గ్రంథాలయమును వీక్షించెదరు.

అఖిలభారతవర్షీయ శ్రీభట్టబ్రాహ్మణ మహాసభ

కార్యనిర్వాహకవర్గ సమావేశము

౩-౫-౪౨ తేదీ కొత్వాలిసనిరమున అఖిలభారతవర్షీయ శ్రీభట్టబ్రాహ్మణ మహాసభయొక్క కార్యనిర్వాహకవర్గ సమావేశము నిశ్చయింపబడినది. ......

హె. ఎ. హె. నిజాంస్టేటు రైల్వే

1 మే 1942 నుండి కొంతకాలమువరకు జెనవాడ, వాడీల మధ్యనడచు 1 అప్ మరియు 2 డౌన్ ప్యాసింజరు బండ్లలో డైనింగ్ కార్లు వుండవు. వికారాబాదు, పర్లివైద్యనాథ్ సెక్షన్లో డైనింగ్ కార్లు మహబూబ్నగరుబాదు వికర్ మరియు పర్లి వైద్యనాథ్ మధ్య మాత్ర మే నడచును.

చీఫ్ కమర్షియల్ మేనేజరు.

Golkonda Patrika

Volu 16 — No 561 | Published on every Monday and Thursday — Hyderabad Dn. | 23—4—1942

క్రిప్స్ ప్రతిపాదనలపై గాంధీమహాత్ముని అభిప్రాయము

ఎవ్వరును అంగీకరించజాలనంత హాస్యాస్పదములనుట

భారతీయ స్వాతంత్ర్యసాధనకుగల మార్గములు

[illegible]

సిరిసిల్ల

బద్దంఎల్లారెడ్డిగారిపై కేసు

(ఓ-వి)

శ్రీయుత ... రావుగారు ఎల్లారెడ్డిగారి తరఫున వాదించుచు సిరిసిల్లా మున్సిఫ్ కోర్టువారిపై లోనికి తేబడిన కేసు అసత్యమనియు, దీనికి ముఖ్యకారణము శ్రీ ఎల్లారెడ్డిగారికిని ... రెడ్డి ... [illegible]

[illegible]

జి. రఘునాథ్ మల్

బ్యాంకర్

[illegible]

అట్లాంటిక్ చార్టరును గురించి రూజ్వెల్టు గారి అభిప్రాయము

రూజ్వెల్టుగారు వాషింగ్టనులో ఏప్రిలు 21వ తేదిన ... సందర్భమున ఉపన్యసించుచు అట్లాంటిక్ చార్టరు ఈ ప్రపంచమందు కొన్ని భాగాలకుమాత్రమే వర్తించదనుటకొప్పరిరి- తన అభిప్రాయమేమనగా, అది ప్రపంచమునకును వర్తించును-అని వారనిరి. [illegible]

అమెరికను మిత్రమండలికి హెచ్చరిక

[illegible]

[illegible]

వేంకటరామారెడ్డిగారి పటము

హైదరాబాదు శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయమువారు సోమవారం 20 ఏప్రెల్ నాడు రాజాబహద్దరు వేంకటరామారెడ్డి ఓ. బి. ఇ గారి రూపపటముయొక్క ఆవిష్కారణము (అనావరణ) మహోత్సవము చేసిరి- రాజాపన్నాలాల్ పిత్తీగారు అధ్యక్షత వహించి కార్యక్రమమును నడిపిరి- [illegible]

[illegible]

ఆ ఖుర్శాదు నాడు ప్రొద్దున 10-10 గంటలకు ఇంగ్లీషులో ... రేడియోలో మాట్లాడును.

నెల్లూరు అల్లరులు

[illegible]

నపుంసకతైలం

బాల్యములో ... [illegible] 1సీసా రూ 10 వి- పి- 0 8-0 అర్ధసీసాలు దొరకవు.

బంగారు నపుంసక తైలము

[illegible] 1సీసా రూ 25 0 0

హైదరాబాదు తేలుమందు

[illegible] సీసా రూ 1 వి పి 0-8-0

సుఖనిద్రామృతం

[illegible] 1సీసా రూ. వి. పి. 0-8-0

గర్భనిరోధి

[illegible] డాక్టర్ రత్నంఅండ్ సన్సు మెడికల్ హాల్, 2803 వి మల్కపేట. హైదరాబాదు(దక్కన్)

బ్రాంచి:- కాయసిద్ధి కల్యాణం మార్కెటు. ఫో 1

మ- ఘ- వ- నిజాంస్టేటు రైల్వే

నోటీసు

1 మే 1942 నుండి మొదలుకొని ఈ రైల్వేలో వికారాబాదు పర్లి వైద్యనాథ్ సెక్షనులోని, హైర్ మరియు ... స్టేషన్లు ... నున్న ... లలో సామాను ఎగుమతి దిగుమతులకై లోకల్ గాను, త్రూగాను బుక్కింగుకొరకు మూసివేయబడినది.

చీఫ్ కమర్షియల్ మేనేజరు

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L